ఆంధ్రజ్యోతి తా. 03-09-25




మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

# ఎస్‌బీఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవాబుపేట, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. మంగళవారం ఆర్కతలలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్‌చౌదరి హాజరయ్యారు. రైతులు, ప్రజలకు అవసరాలకు అనుగుణంగా ఎస్బీఐ సేవలందిస్తోందన్నారు. ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన ప్రీమియం రూ.436 చెల్లించి రూ.2లక్షల బీమా రక్షణ పొందొచ్చన్నారు. సురక్ష బీమా యోజన ప్రీమియం రూ.20తో రూ.2లక్షల బీమా సదుపాయం అందుతుందన్నారు. పంటల, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, రీకేవైసీ సేవలను ఎస్బీఐ అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీఐ ఏజీఎం తాన్యా శర్మ, డీజీఎంలు కుమార్‌రోహిత్, సతీశ్‌కుమార్, ఏజీఎం నితిన్‌కుమార్, రమ్య, ఎల్డీయం యాదగిరి, ఎంపీడీవో అనురాధ, ఎజీఎం ఎస్‌ఎల్‌బీసీ శ్రీహరి, నవాబుపేట బీఎం అరుణ్‌కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.